Regd. No.
H NL. 18
సంపుటి: 55
సంచిక: 40

జమీన్ రైతు

5-10-84
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

మంత్రివర్గ విస్తరణా? శాసనసభ రద్దా?

మంత్రివర్గవిస్తరణా? శాసనసభరద్దా? ముఖ్యమంత్రి శ్రీ రామారావు దేన్ని గూర్చి ఆలోచిస్తున్నారు? రేపటిప్రారంభ మిస్తున్నారు? శాసనసభా రాజకీయవర్గాలను ఈ సందిగ్ధావస్థలో వుంచి తికమక పెడుతున్నారు రామారావు. ఆయన కెంటి మంచిచెడ్డలను, లాభనష్టాలను, సాధ్యాసాధ్యాలనుగూర్చి ఆలోచిస్తున్నారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. దేన్ని గూర్చి అయినా ఆయన తీవ్రంగా ఆలోచిస్తున్నట్లే వుంది. లేకుంటే నలభై రెండేళ్ళపాటు జీవితభాగస్వామిగావుండిన ధర్మపత్ని శ్రీమతి బసవతారకం అంత్యక్రియలు జరిగిన మరురోజే మద్రాసు నుండి హైదరాబాదువరకుగత్తివుండరు. ఆ మరురోజే (శుక్రవారం) ఢిల్లీకి విమానం ఎక్కివుండరు; అది పరిశీలకుల నిశ్చితాభిప్రాయం.

మంత్రివర్గ విస్తరణ ఆలోచనను ఆయన విరమించుకున్నారనుకోలేము; కాని వచ్చిరోజులపాటు- కనీసం భార్య ఉత్తరక్రియలు అయ్యేంతవరకు విస్తరణ వుండకపోవచ్చు. ఉత్తరక్రియల విషయం ఎట్లున్నా, మంత్రులుగా ఎవర్ని తీసుకోవాలి? ఎవర్ని ఎట్లా సంతృప్తి పరచాలి? పార్టీలో మరొకచీలిక రాకుండా ఎట్లాచూచుకోవాలి? ఈప్రశ్నలు వర్షం జుట్టు తక్కువకాలం దాంచు. ఇప్పుడు ఒకఅడుగు ముందుకువేసినా, ఒకడుగు వెనక్కువేసినా చిక్కే; వేసే ప్రతిఅడుగు జాగ్రత్తగా ఆలోచించివేయాలి. ఆ అన్య తంత్ర, ఆ పరాధీనత ఆయన స్వభావానికి పరిపడని విషయాలు, భాస్కర

రెండూ ఆలోచనలో వున్నాయా?

రావు చీలికతర్వాత, తన వ్యక్తి తర్వాత శాసనసభ్యులను తనచేతి కీలుబొమ్మలుగా వున్నదిరోజు, తాను వారి చేతిలో కీలుబొమ్మ కావలసిన దౌర్భాగ్య స్థితి దాపురించింది. అయినా దిగమింగి లౌకికంగా ముందుకుపోవలసిన పరిస్థితి అనివార్యమైపోయింది.

మంత్రివర్గ సంఖ్య ఎంతవరకు పరిమితంచేస్తారు? ఎందరికి మంత్రిత్వాలిస్తారు? ఎందరికి కార్పొరేషన్లుఇస్తారు? మరెందరిని జిల్లాస్థాయి పదవులతో సంతృప్తి పరుస్తారు? తలగింగిగాలుతిరిగే పనియిది, బయటకు 141 గుర శాసన సభ్యులా తనపట్ల భక్తిప్రపత్తులతో ప్రేమాభిమానాలతో కష్టకాలంలో తనకోటవుండినారని వర్ణించేస్తుయిప్పు ఎంత గంభీర ప్రకటనలు చేసినా, తన అనుయాయులను పదవుల పంపకంగోసం రెండుమూడు వర్గాలుగా విభజించకతప్పదని పరిశీలకుల భావం. క్లిష్టసమయంలో తొలి శిబిరం మొదలు చివరినిమిషం వరకు ఎటువంటి అరమరికలు, అర్థహృదయాలు, ఆలోచనలు లేకుండా గుడ్డిగా శిబిరంలో తనకు అండగా నిలబడినవారిని రామారావు ప్రత్యేకంగా చూడకతప్పదు. తర్వాత వచ్చినవారు, అటుఇటు నాటకాలాడిన వారు, శాసనసభలో ఓటింగువరకు అనుమానితులుగా వుండినవారు, నమ్మకం తక్కువైనా నోరుకలిగినవారు; పదవి ఇచ్చినా ఇవ్వకపోయినా, ఎటువంటి పదవైనాయిస్తే పనిపెట్టుకోక ఏమిచేయలేని విప్పకోయుదు... ఈవిధంగా అనేక వర్గాలుగా చీల్చబడి, పదవులపంపకాన్ని గూర్చి ఆలోచించవచ్చునంటారు. ఏ జిల్లాలో తన అనుయాయులెక్కువమంది వుంటారో, ఏజిల్లా రెండవ మంత్రిత్వం ఇవ్వకపోయినా సమస్యకాకుండా పోతుం దోననే ఆలోచనకూడా వుండవచ్చు.

నెల్లూరుజిల్లా విషయమే తీసుకుంటే రెండవ మంత్రిత్వపు ప్రసక్తే వుండకపోవచ్చునంటారు. నైతికంగా అయితే ఆనం రాంనారాయణరెడ్డికి ఇవ్వాలి; కాని అయన్ను క్రీడా మండలికోనే పరిపెట్టుకోమన్నా. ఆయన చేయగలిగేదేమీలేదు. బెజవాడ పాపిరెడ్డిగారు మంత్రిగా తీసుకోబడవచ్చునని ఒక వదంతివుంది కాని, అదికూడా జరక్కపోవచ్చునంటారు. ఇక ఎప్పటికైనా సంతృప్తి పరచవలసిన అవసరమునేది కలిగితే, చక్కెర ఫ్యాక్టరీవంటి జిల్లా స్థాయి పదవులు దానం చేయటవచ్చునని పరిశీలకుల అభిప్రాయం. ఏమైనా మంత్రివర్గ విస్తరణంటూ జరిగితే, మంత్రివర్గ సంఖ్య ముప్పయికి పైమాటగానే వుండబోతుంది.

కాని ప్రాణాన్ని చంపుకొని, అంతటి దారోహమని రామారావుగారు మంత్రివర్గాన్ని విస్తరిస్తారా అనేది అనుమానం. పోయిన పదవిని ప్రజా పోరాటంతో పెరుక్కోగలిగిన వారు, కొత్త ఎన్నికలతో ప్రజలముందుకు పోతే అనుమతించిన ప్రతిష్ఠతో మిత్ర పక్షం మీద తనపక్షం దెబ్బతింపులు వీటిమీద ఆధారపడకుండా గతసార్వత్రికం కంటే ఎక్కువమందిని గెల్చుకొని మరొకసారి సూపర్ లీడర్ గా చెలామణి కావచ్చుననే ధీమా. అక్కడ నిర్వాకం రామారావుగారికో తొంగిచూస్తున్నాయన్న, అందువల్ల అందరికి అదునుదగ్గిపడిగి అప్రజాస్వామ్య తంత్రపు నాయకుడుగా చెలామణి కావలంటే, ఇప్పుడే రద్దుచేసి కొత్తగా ఎన్నికలకు రామారావు సిఫారసు చేయవచ్చునని దృఢంగా అభిప్రాయ పడటం జరుగుతున్నది. మంత్రివర్గ విస్తరణ

—కొరవ 8 వ పేజీలో



ప్రముఖ కాంట్రాక్టరు, సినీ ప్రపంచంతో ఎక్కువ సంబంధబాంధవ్యాలు కలవారు,
ప్రస్తుత ప్రాంతీయ సెన్సార్ బోర్డు (మద్రాసు) సభ్యుడు,
ఆంధ్రప్రదేశ్ బిల్డర్స్ అసోసియేషన్ ఛేర్మెన్

తిక్కవరపు సుబ్బరామిరెడ్డిగారు

అఖిలభారత ఫిలిం సెన్సార్ బోర్డు (బొంబాయి) సభ్యులుగా
నియమితులైన సందర్భములో మా హృదయపూర్వక

శుభాకాంక్షలు అందజేస్తున్నాం

ఎల్. ఎస్. కెనాల్స్ కాంట్రాక్టర్స్
నూజివీడు

ఏడవ పంచవర్ష ప్రణాళికట- అబ్బో! బ్రహ్మాండంగా ఉంది!

అప్పట్లోనూ, వైద్యము, విద్యుత్ సౌకర్యాలు లేని పల్లెలు ఎన్నో ఈ జిల్లాలో ఉన్నాయి. అంటే బ్యాంకింగ్ సౌకర్యం, అన్ని ... గ్రామాలు ... అని ... తర్వాత చూసుకోవచ్చు. మరి ... అభివృద్ధి గ్రామాలు అవతరించిన జిల్లాలో ఎన్ని వున్నాయో లెక్కలేనన్ని, ... అంతా ... అన్నీ వాస్తవమైతే, ఏడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో జిల్లాలో అనేక గ్రామాలు ... అభివృద్ధి గ్రామాలు అయ్యే అవకాశం వుంది. ఐతే వరాలు అవసరం అవుతున్నాయి. ఇప్పటికి అరువంచ వర్ష ప్రణాళికలు పూర్తయ్యాయికదా! ... తెల్లవారవలసి రాలేదు ... అనవచ్చు ... అంత 'దరాలు' లేదు. ఈ పంచ వర్ష ప్రణాళికల్నీ అవకాశం ... గానీ, వాటిలో ... వాస్తవంలోకి ... మాట ఎవరూ కాదనలేరు. ఐతే ఏడో సామెతచెప్పినట్లు రాళ్ళకు పెట్టిందే ... అంతా ... అమలు జరుగదు.

జిల్లాను
నాలుగు జోన్లుగా
విభజించారు-
మొత్తం 170 కోట్లు
ఖర్చుచేస్తారట!
అన్ని రంగాలలో
అభివృద్ధి అంకెల్లో
అద్భుతంగా ఉంది!

మొన్న 30 తేది ఉదయం ... హాల్లో జరిగిన జిల్లా ప్లానింగ్‌బోర్డు అన ... జిల్లా ... సమావేశంలో ... ఏడవ పంచవర్ష ప్రణాళికలో జిల్లాలో చేపట్టబోయే పథకాలనుగూర్చి ... చక్కగా వివరించారు. దాంతోపాటు ఒక నూట యాభై పేజీల పుస్తకంకూడా ఇచ్చారు. అదిచూస్తే, ఆమె వివరణవింటే, ... ఎంత ఓపిగ్గా, ఎంత అవగాహనతో ఈ ప్రణాళిక రచించారా అని ఆశ్చర్యం కల్గుతుంది. ప్రతిప్రణాళికలోవుండే 'రొటీన్' అంశాలునరే. అవి ఏ అధికారి అయినా తయారుచేయవచ్చు. కానీ జిల్లాఅభివృద్ధిని దృష్టిలో వుంచుకొని కొన్నికొత్తపథకాలు వేయడంలో ఆమె సామాజిక దృక్పధం ముందుచూపు తెలుస్తాయి.

ఏడవ పంచవర్ష ప్రణాళిక అమలుకు సంబంధించి జిల్లాను నాలుగు జోన్లుగా విభజించారు- నెల్లూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం(?), ... తాలూకాలు ఎ జోన్: గూడూరు, వాకాడు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరి తాలూకాలు బి జోన్: ఆత్మకూరు, పొదలకూరు, రాపూరు తాలూకాలు సి జోన్: ఉదయగిరి, కావలి, వింజమూరు తాలూకాలు డి జోన్.

1985 నుండి 1990 దాకా-ఆ అయిదేళ్ళకాలంలో-జిల్లాలో మొత్తం ప్రణాళిక పెట్టుబడి 170 కోట్లా 72 లక్షలు. అందులో ఎ జోన్‌కు 39 కోట్లా 98 లక్షలు, బి జోన్‌కు 39 కోట్లా 45 లక్షలు సి జోన్‌కు 27 కోట్లా రెండులక్షలు, డి జోన్‌కు 32 కోట్లా 45 లక్షలు ఖర్చుచేస్తారట.

ఇక వివిధరంగాలలోకిపోతే, వ్యవసాయరంగంలో 87,875 ఎకరాలను కొత్తగా సాగులోకి తెస్తారు: 52 లిఫ్టిరిగేషన్ పథకాలు, 850 బోరింగు బావులు వేస్తారు, దాదాపు 280 చిన్నపెద్ద నీటి పారుదల వనరులు (చెరువులు,కాల్వలు ఆనకట్టలు వగైరాలన్నీ కలిపి) బాగు చేస్తారు.

విద్యుత్‌రంగంలో 150 గ్రామాలకు, 580 మజరాగ్రామాలకు, వంద కాలనీలకు విద్యుచ్ఛక్తినిస్తారు: 28 వేల పంపుసెట్లకు కరెంటు సరఫరాచేస్తారు; 50 సబ్‌స్టేషన్లు నిర్మిస్తారు.

విద్యారంగంలో చాలా కార్యక్రమాలున్నాయి, 180 ప్రాథమికపాఠశాలలు, 75 అప్పర్ ప్రయిమరీ స్కూళ్ళు, 50 హైస్కూళ్లు ప్రారంభిస్తారట. ఇవికాక ప్రతితాలూకాలో ఒక్కొక జూనియర్ కాలేజి; పన్నెండవవర్షం నెల్లూరులో బాలికలకు, వింజమూరులో బాలురకు పాలిటెక్నిక్‌లు; మూడేళ్ళలో కావలి, పొదలకూరు, సూళ్ళూరుపేటల్లో ఐ. టి. ఐ. లు; రెండేళ్ళలో వింజమూరు, వెంకటగిరిల్లో టీచర్స్ ట్రెయినింగ్ ఇన్స్‌టిట్యూట్లు, ఆత్మకూరులో మహిళా డిగ్రీ కళాశాల; ఉదయగిరిలో ప్రత్యేక కోర్సులతో ఒక డిగ్రీకాలేజి. ఇవన్నీకాక, మధ్యలో చదువు ఆపేసిన వాళ్ళకోసం (డ్రాప్‌ఔట్స్) ప్రత్యేకంగా ప్రతిమండలంలో ఒక ... ఎం. బి. బి. ఎస్; ఇంజనీరింగ్ ... పరీక్షలకు తర్ఫీదునిచ్చే ఒకవిద్యాసంస్థకూడా

—కొరవ 10 వ పేజీలో

PHILIPS



మూడు బ్యాండ్ల 'ఫీలెట్టా' రేడియో
అథరైజుడు మెయిన్ డీలర్లు :
సాయినాథన్ అండ్ కంపెనీ
ESTD. 1939 నెల్లూరు ఫోన్ : 5078

Andhra Asbestos Corporation Ltd.,
(A Joint Sector Undertaking)
1/39-D. NEAR SREERAMA THEATRE.
PULIVENDLA-516 390 :: CUDDAPAH DIST

APPLICATIONS ARE INVITED FOR THE POST OF "2nd CLASS MINE MANAGER."

Qualifications - 2nd Class Mine Managers Certificate of Competency (Un-restricted) under M.M.R. 1961

Experience - 3 Years as Mine Manager in underground Mines.

Scale of pay - Rs. 1500-50 - 1750-EB-75-2500. Total emo'uments at the beginning of the grade will be Rs. 1900/-

Applications with complete Bio-data along with attested copies of Certificates should be sent to the General Manager. M/s. Andhra Asbestos Corporation Ltd. 1/39-D. Near Sreerama Theatre. Pulivendla-516 390 Dist. Cuddapah (A.P.) on or before 10th October. 1984, superscribing the envelope with name of the post applied for.

పినాకినీ తీరం

సుబ్బరామరెడ్డికి అభినందనలు

శ్రీ టి. సుబ్బరామరెడ్డి సెంట్రల్ సెన్సార్‌బోర్డు సభ్యుడుగా నియమింపబడినాడు. ఈవిధంగా నియమింపబడిన తొలి ఆంధ్రుడు శ్రీ సుబ్బరామరెడ్డి. ఏవిధంగాచూసినా, తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీలో గుర్తింపుకు వచ్చింది అని ముఖ్యమంత్రి శ్రీ రామారావు అభినందించదగిన విషయమిది.

సుబ్బరామరెడ్డి బడా కాంట్రాక్టరుగానే అందరికీ పరిచయం. కాని అతను ... వ్యాపారస్తుడో, సాంస్కృతిక కార్యకలాపాలపట్ల అంత ఆసక్తిగలిగినవాడు. ధనవంతుడుకాబట్టి రాజకీయవాదులమీద అతనికి పలుకుబడి వుండిపోతుంది; కాని అతనికిమాత్రం రాజకీయాలపట్ల అభిలాషలేదు: పదవులపిచ్చిలేదు. అతని తంగాన్ని తనసోదరుడు, రాజ్యసభ సభ్యుడు శ్రీ చంద్రశేఖరరెడ్డికి వదిలిపెట్టినట్లున్నాడు.

ఒక్కోవ్యక్తి అభిరుచి చిన్నవయసులోనే వ్యక్తమవుతుంటుంది. నాకు తెలిసి సుబ్బరామరెడ్డికి మొదటినుండి సినిమాలపిచ్చే ఎక్కువ. అంటే రోజుకు రెండు మూడు సినిమాలు చూడగలిగేవాడు; ఆరంగంమీద ఆసక్తి అధికం. ఆరంగం అనడంకంటే సినిమా నాయికా నాయకుల పరిచయ స్నేహ సన్నిహిత సంబంధాలంటే ఇష్టం వారితో మెలగడమంటే అతనికి సరదా. అక్కినేని నాగేశ్వరరావు అతని పొరుగింటివాడేకాదు, ప్రాణమిత్రుడుకూడా. నాగేశ్వరరావుగారి పేరొక్కటి ఎందుకుపేర్కొనాలి? చిత్రసీమలో వుండే నటులుకాని దర్శకులు నిర్మాతలు టెక్నీషియన్లుగాని అడుగడుగు అతనికి తెలియనివారెవరున్నారు? అసలు సుబ్బరామరెడ్డి లేకుండా హైదరాబాదులో కాని, మద్రాసులోకాని సినిమాకళలు సన్మానాలు అభినందన సమావేశాలు జరగటం మనంచూశామా? అతను లేని బొమ్మను చూశామా? సుబ్బరామరెడ్డికి చిత్రసీమ అంటే ఉన్నాడుకాదు. ఎన్నెన్నో వంటో ప్రత్యేకమైన ఆసక్తి. అభిరుచి, కాంట్రాక్టులతర్వాత అతను చేపట్టిన రెండవవ్యాపారం థియేటర్లు హైదరాబాదులోని సుబ్బరామరెడ్డిగారి



జంటథియేటర్లు మహేశ్వరి - పరమేశ్వరి దేశంలోనే ప్రసిద్ధమైన థియేటర్లనేవంగతి మీకు తెలుసుననుకుంటాను. ఇది ఎందుకు ఉదహరించవలసి వస్తున్నదంటే, సుబ్బరామరెడ్డికి సినిమా రంగంపట్లవున్న ఆసక్తికి, అనుబంధానికి నిదర్శనంగా పేర్కొనడమే. అటువంటి సుబ్బరామరెడ్డి కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడుగా నియమింపబడడం సముచితమైన నిర్ణయమేనని నా అభిప్రాయం. [అయితే ఒక] సందేహం: సమావేశాల సెన్సార్ సమావేశాలకు పోయేటీక, కూర్చునే ఓపిక అయనకు వుంటాయా అని?

వ్యక్తిగా సుబ్బరామరెడ్డి మంచివాడు, నిగర్వి, నిష్కల్మషంవంటి ముతక పదుకులేని సంస్కారి. వృత్తమాలి

—కొరవ 10 వ పేజీలో

ఉద్యోగ ప్రకటన

జిల్లా సమాచార పౌరసంబంధ శాఖాధికారి కార్యాలయము, నెల్లూరు.

పై కార్యాలయము పరిధిలోవుండు డివిజనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ల దగ్గర కొత్తగా వచ్చిన అటెండర్ల పోస్టులు భర్తీచేయుటకు అర్హులైన దిగువ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుదారులు ఈ క్రింది కనబరచిన వివరము మేరకు దరఖాస్తులు పంపుకొనవలయును.

అటెండరు ఖాళీ వివరములు ;-

6 ఖాళీలు ;- 4 ఇతర కులములవారికి 1 షెడ్యూలు తెగల వారికి 1 వెనుకబడిన తరగతుల వారికి

దరఖాస్తుదారులు ఈ క్రింద కనబరచిన అర్హతలను పొందియుండవలెను.

1. విద్యార్హత : 8వ తరగతి ఉత్తీర్ణులై యుండవలెను.

వయస్సు : 28 సంవత్సరములు/దరఖాస్తు తేది నాటికి/

పై అర్హతలకు సంబంధించిన సర్టిఫికేట్లు నకలు జతపరచవలెను అభ్యర్థులు షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులకు చెందినచో అందుకు రుజువుగా తహశీల్దారు వారిచే పొందిన సర్టిఫికేటు నకలు జతపరచవలెను.

పూర్తిచేసిన దరఖాస్తులను వారి పూర్తి చిరునామాతో జిల్లా సమాచార పౌరసంబంధ శాఖాధికారి కార్యాలయము, నెల్లూరు-1 కు 8-10-84 తేది సాయంత్రము 5 గంటలలోగా చేరవలసిన పంపవలెను.

నిర్ణయించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిశీలించబడవు.

అర్హతగల అభ్యర్థులకు 12-10-84 ఉదయం 11 గంటలకు వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 12-10-84 మధ్యాహ్నం 3 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించబడును.

జిల్లా సమాచార పౌరసంబంధ శాఖాధికారి, నెల్లూరు.

జుగుప్సాకరం

భయోత్పాతం!

18 వ తేదీ వెల్లూరు, 26 వ తేదీ తిరువణ్ణామలైలో వరుసగా తంబిదురై వంటి వాడిని గుర్తుపట్టలేనంతగా ముఖాన్ని ఛిద్రం చేసి, తలపై బలమైన ఆయుధంతో మోది, గొంతు కోసి, దోపిడీలు వగైరాల్లో భయోత్పాతాన్ని కల్గించారు. దీనివెనుకున్న దురుద్దేశం, ఒంటరిగా తోడుదొంగ ప్రయాణించడం తథ్యం. వస్తుంది విస్తరణప్రాంతంలో, వెళ్లేటప్పుడు కొత్త ఎడంగాసున్న ఇంట్లలో వుంటాంలేకే భయం. రాత్రికి మనగతి ఏమిటోనన్న తథ్యం.... వ్రణంది వ్రణకోశ వ్రణనిమగ్నం మానవిక చిత్రహింసకు గురిచేస్తున్నారంటే అతిశయోక్తికాదు.

దొంగతనాలు, దారికాచిదోచుకోవడం కొత్తకాదు; దొంగతనం చేసి ఎదుర్కొన్నవారిని కొట్టడం కొత్తకాదు, అక్కడక్కడ అత్యాచారాలు వగైరాలు వెలుగుచూడటమూ కొత్తకాదు; హత్యలూ కొత్తకాదు. కానీ పై మూడుపోట్లు జరిగినట్లు ఆనాయకులు ఎవరూ ఎందుపోయినా కిరాతకంగా, పైశాచికంగా, క్రూరాతిక్రూరంగా దంపతీహత్యలనేది ఈప్రాంతంలో ఇదే మొదటిసారి. రువండిన వర్తకులున్నా, హత్యం చొమ్మలుచూసినా గుండె ఝల్లుమనిపిస్తున్నది. ఏకారైనా ఈక్రూరులైనవారే తలపూ కాతుకొని వున్నదేమోనన్న భ్రాంతితో ప్రతిఒక్కరూ తల్లడిల్లిపోతున్నారంటే నమ్మండి!

ఈ ఎండిపోట్లు మనుషులుకాదు; మనిషి ప్రాణాన్ని పీనుదోమ ప్రాణంకంటే హీనంగా పరిగణించే రాక్షసులుగా రూపధరులు. వారి హృదయాలు రాతిదాన్యం. కరుణ కనికరంతో వ్యవహరించే మృదువైనవికాదు; కఠిన పాషాణం. అవును వాటిలో హృదయాలు వున్నట్లుంటే నమ్మడం కష్టం. దూపాటుకొనైనా ఒకప్రాణాన్ని బలిగొనే కసాయిలాంటి హృదయాలు చోటెక్కడుంటుంది! జరిగిన వద్దతినిబట్టి, అనుసరించిన విధానాన్ని బట్టి ఒకేవ్యక్తం ఈ మూడుహత్యలకు పూనుకున్నట్లు విదితమవుతుంది. వీరు జాతీయ రహదారులమీద స్కూటరు వగైరా ద్విచక్ర వాహనాలమీద పోయేవారినిమాత్రమే టంపుచేశారని, వారినిమాత్రమే దోపిడీ చేస్తారని ముందు చెప్పడంవినడం అబద్ధమని తిరుపతి వంపుదన తుఱువే చేస్తుంది. వీరు ఇండ్లనుకూడా ముట్టడిస్తారని, ప్రేమకూడా మినహాయించరని, మానభంగాలవంటి అకృత్యాలకుకూడా పాల్పడకుండా వుండరని తిరువతి దోపిడీ విదితం చేస్తుంది. నెల్లూరులో దారుణంగా ముగ్గురు చంపబడి వారినివస్తు దోపిడీ చేయబడిన రత్నం వ్యవహారం, తిరువతిలోకూడా పెద్ద మొత్తంలో రత్నం నగదు పోయినట్లు వార్తలు రాలేదు. వెంగళూరు వంగతి వెలియదు, దీన్నిబట్టి పరిశీలిస్తే రత్నం, బంగారువంటి వస్తువులూ లేక మనుషుల ప్రాణాలు అనేవందేహం కలుగుతున్నది. వత్సయాగంవలె మానవయాగం చేయాలనే, పెట్రింపుతో వీరు ఈహత్యలకాండ పూనుకుంటున్నారా అనిపిస్తుంది.

కారణం ఏదైతేనేమి హోరుమంటే వదిమందికూడాలేని ఈ దొంగ ముఠా ఆకస్మికవ్రణంను గజగజ వణికించివేస్తున్నారు; కంటిమీద కునుకు కొంతంకూ చేస్తున్నారు. వ్రతిచోట కావలినింతరంగంగతిగిన పోలీస్ ఈ ఐదిరోట్లు వరుసగా హత్యలు దోపిడీలు చేసుకుంటూపోతూవుంటే వట్టుకోలేకపోవడం అవమానకరంగావుంది. వ్రణంకు రక్షణలేకపోవడంకాదు, వ్రణకు భయోత్పాతానికి తోనుగావడంకాదు; పౌరిక అసమర్థతకు, విపరీతకు వ్రత్యక్షనిదర్శనంగాకూడా వుంటుంది.


పౌరిస్‌లో ఏమాత్రం వమర్థతవున్నా, చురుకుదనమున్నా, ఇటువంటి వేరాలు వేరస్తుంకు వణుంచించిన వరిష్కారమున్నా, వీరిన్నిటికిమించి క్రింది కానిస్టేబుల్ మొదలు వైఅసిసవరకు ఇంతలో తమ వరుస వ్రతిష్ఠ ఇమిడివున్నాయని భావించివున్నా ఆ దొంగాటుల్లు తిరువతివరకుకూడా పోయి వుండేవీడలేదు; వారు నెల్లూరులోపే వట్టుబడిపోయివుండాలి. అట్లనే తిరువతి నుండి వెంగళూరు వరకుకూడా వారు వేరివుండకూడదు. ఈ వంపాదకీయాన్ని పాఠకులు చదివేలోగా ఈ దొంగాటుల్లు ఇంకొక్కచోట ఇంకే హోకృత్యానికి పాల్పడలేదారోవసిస్తుంది. మన పౌరిస్‌వ్యవస్థ, ఇంటలిజెన్స్ విభాగం పూరంగా వివరంకాంక్షే వేరస్తుంది రాజ్యమైపోతున్నది.

వ్రభుత్వం, ఆరంభ కొత్తగా హోం మంత్రి అయిన కాసుబ్రహ్మణ్యం ఈనేరాంవైపు దృష్టి సారించినట్లులేదు; వాడు ఇంకా రాజకీయభూవంమంతి బయటవడినట్లులేదు. తమవవ మాన ప్రాణాంకు రక్షణలేకపే రాష్ట్రం వ్రజల్లో ఏరాడు ఏర్పడుతుంటే, ఎహాళవంత్యాక్రవణ భయోత్పాతానికి ఏనాడు గురియవుతారో అనాడు ఇక్కడ ఒక వ్రభుత్వం వున్నట్లు, పౌరిస్‌వ్యవస్థ వున్నట్లు కొక్కాడు. మళ్ళీ మంత్రిఅయినందుకు మొక్కుబడి చెల్లించడానికి తిరువతికిరోయిన హోంమంత్రికి, రాష్ట్ర మాకజుకాండ జరిగిన వ్రతేకాంశం చూడాంటే తంపస్సు రాకరోవడం కోరదీయం!

ఎన్. టి. ఆర్ వ్రభుత్వం విహాద బిజెపి పెత్తనంచేయాలనిఉందా?

ఎన్. టి. రామారావుగారి వ్రభుత్వం కాంగ్రెసేతర వ్రతివక్షం దయాదిక్షీద ఆధారవడివుంటే వు-డవచ్చుకాని అంత మాత్రాన అసార్టీ వ్రభుత్వ వ్యవహారాంలో తోక్యం కల్గించుకోవాలనడం వమంజసం ఏట్లాలవుతుంది? వంహా వంపూ లేర్వుక్కాలని సూచనలు వస్తున్నాయి. కాంగ్రెసేతర వ్రతివక్షాలు ఏర్పరచే వంహా వంపం రామారావుగారి వ్రభుత్వానికి వంహారివ్వాలని, ఆయన అనంహాంవు దృష్టిలో ఉంచుకొని వరిపాలన సాగించాలని తకవు సూతనలిస్తున్నారు. ఇతరవ్రాప్తీం వంగతి అటుంచి, భారతీయ జనతావార్టీ ఇటీవల చిత్తూరులో వమావేశమై ఈనడహానంపం మీద ఒక తీర్మానంకూడా చేసింది.

రామారావుగారు వ్రభుత్వానికివచ్చిన తర్వాత, అనుభవం లేకనైశేనేమి, అహంకారంతోనైశేనేమి, దువ్వంహాలవల్లనైశేనేమి కొన్ని దుర్నిర్ణయాలు చేసినమాట వాస్తవమే అశేవాట్ని ఆయనే గుర్తించారని, వరిదిద్దుగోవాలని; భవిష్యత్తులో అటువంటి తప్పులజరక్కుండాచూసుకోవాలని, అంతేగాని, అతుల అనుభవరాహిత్యమని అవహాచేసుకొని బిజెపి వంటి పార్టీలు 'వంహావంపం' అంటూ వ్రభుత్వ వ్యవహారాల్లో నిర్ణయాల్లో విధానాల్లో తోక్యం కల్గించమనడం ఎట్లావుంటుంది? వంహావంపూ లేర్వుక్కాలని సూచనలు వస్తున్నాయి. కాంగ్రెసేతర వ్రతివక్షాలు ఏర్పరచే వంహా వంపం రామారావుగారి వ్రభుత్వానికి వంహారివ్వాలని, ఆయన అనంహాంవు దృష్టిలో ఉంచుకొని వరిపాలన సాగించాలని తకవు సూతనలిస్తున్నారు. ఇతరవ్రాప్తీం వంగతి అటుంచి, భారతీయ జనతావార్టీ ఇటీవల చిత్తూరులో వమావేశమై ఈనడహానంపం మీద ఒక తీర్మానంకూడా చేసింది.



రామారావుగారు వ్రభుత్వానికివచ్చిన తర్వాత, అనుభవం లేకనైశేనేమి, అహంకారంతోనైశేనేమి, దువ్వంహాలవల్లనైశేనేమి కొన్ని దుర్నిర్ణయాలు చేసినమాట వాస్తవమే అశేవాట్ని ఆయనే గుర్తించారని, వరిదిద్దుగోవాలని; భవిష్యత్తులో అటువంటి తప్పులజరక్కుండాచూసుకోవాలని, అంతేగాని, అతుల అనుభవరాహిత్యమని అవహాచేసుకొని బిజెపి వంటి పార్టీలు 'వంహావంపం' అంటూ వ్రభుత్వ వ్యవహారాల్లో నిర్ణయాల్లో విధానాల్లో తోక్యం కల్గించమనడం ఎట్లావుంటుంది? కాంగ్రెసేతర వ్రతివక్షాలు ఏర్పరచే వంహా వంపం రామారావుగారి వ్రభుత్వానికి వంహారివ్వాలని, ఆయన అనంహాంవు దృష్టిలో ఉంచుకొని వరిపాలన సాగించాలని తకవు సూతనలిస్తున్నారు. ఇతరవ్రాప్తీం వంగతి అటుంచి, భారతీయ జనతావార్టీ ఇటీవల చిత్తూరులో వమావేశమై ఈనడహానంపం మీద ఒక తీర్మానంకూడా చేసింది.

ఈ జి. ప. సమావేశాలవల్ల ఫలితం ఏమైనా ఉందా?

మధ్యాహ్నం 3 గంటలనుండి సాయంకాలం 6 దాకా ఏర్పాటు చేసిన మూడు గంటలసేపు జి.ప. సర్వసభ్య సమావేశం జరిగితే, సభ్యులకు కేటాయించబడిన సమయం చాలా తక్కువ. ఆయా సమితుల సమస్యలను చర్చించడానికి వీలుగా సభ్యులు ప్రశ్నలు అడగడం, సమస్యల పరిష్కారానికి వ్యక్తపరచడం, ఆ సమస్యలకు సంబంధించిన అధికారుల సమాధానం రప్పించడం, ప్రశ్నలు సంధించడం – ఇటీవలను ఆయా సభ్యుల సంబంధిత సమస్యలు, ఎవరికి కావలసిన ప్రశ్నలు వారు వేస్తారు. సభా సమితిలో సభానాయకులో సభా మధ్యంతరం పూర్తికాలేదేమంటే అంటారు, అందుకనే సమాధానం చెప్తారు, ఇటీవరకు.

కొన్ని జి.ప. సమితి సమావేశంలో ఎట్లా అంటారా? ఏమి సమీక్ష చేస్తున్నారు కాబట్టి అంటారా? ఒక్కొక్క శాఖకు సంబంధించి జరుగుతున్న పనిని ముందు సమీక్షించి ఆ తర్వాత దానిమీద సభ్యుల ప్రశ్నలు వేయడం, అధికారుల సమాధానివ్వడం జరుగుతుందిగానీ, వాళ్లను అప్పటికప్పుడు సమాధానివ్వమంటూనే ప్రశ్నలు వేయడంఏమిటి?

150 గ్రామాలకు హుళక్కిగా కరెంటిచ్చారట!

హరిజన హాస్టళ్లలో మూడు వేల సీట్లు ఖాళీగా వున్నాయట!

జిల్లాలో పద్నాలుగు వ్యవసాయాధికార్ల పోస్టులు ఖాళీ!

అసలు అజెండాలోని విధంగా ప్రశ్నలు ముందుగా పంపడం, అధికారులు సమాధానాలతో రావడం, వాటిమీద ఉపప్రశ్నలేవైనా అడగడం జరుగుతుంది. ఈ విధంగా జి.ప. సమావేశం జరగడంవల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని మా ఉద్దేశం.

29 కేది మధ్యాహ్నం తొలుపానలో, జిల్లాలోని అన్ని తాలూకాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలంటూ ఆర్థిక మంత్రి శ్రీనివాసులురెడ్డిగారు అందజేసిన శుభవార్తతో సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి సమితి అధ్యక్షులందరూ వ్యయం వరావికొచ్చినట్లు వచ్చారుగానీ, శాసన సభ్యులలో కొందరి గైర్హాజరు మాత్రం కొట్టొచ్చినట్లు కనబడింది. వెంకయ్యనాయుడుగారు రాలేదు. అధికారులకు ఆరోక లీవ్ అయిపోయింది. ఆనం వెంకటరెడ్డిగారూ రాలేదు, రామనారాయణరెడ్డికూడా రాలేదు. చెన్నారెడ్డి పెంచలరెడ్డిగారు రాకపోవడం కొరతనిపించింది, ఎం.పి. పసల పెంచలయ్య రాకపోవడంతో సభకు విసర్గు లేకపోయాయి.

దీనికిముందు జరిగిన జిల్లా ప్లానింగ్ బోర్డులో కూడా సమితి అధ్యక్షులకు స్థానం ఉండాలంటూ ఉదయగిరి నారాయణరెడ్డి

— కొరవ 8 వ పేజీలో



మహికో విత్తనాల విశిష్టతలు:

• వంశ శుద్ధత-అత్యంత నాణ్యమైన మూల విత్తనాల నుండి ఉత్పత్తి చేయబడినవి. • భౌతిక శుద్ధత. • మొలకల శక్తి. • శక్తివంతమైన పెరుగుదల. • కీటక నాశినులు మరియు క్రిమి కీటక నాశినులతో శుద్ధి చేయబడినవి. • నిపుణుల పర్యవేక్షణ క్రింద ఉత్పత్తి చేయబడి నిరంతర మరియు పరీక్షల తర్వాత మంజూరు చేయబడినవి.

Quality Seed mahyco® Seed

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లిమిటెడ్

తిరుపతి దర్శనం

తిరుపతి పౌరులను గజగజ వణికించిన బందిపోట్ల ఘాతుకం!

[ఈవారంనుంచి తిరుపతి వార్తలు ప్రచురిస్తున్నాము. –సం]

26 చేది రాత్రి తిరుచానూరు సమీపం శ్రీనివాసపురం కాలనీలో జరిగిన రెండు హత్యలు: ఆ బీభత్సం వార్తలు బయటప్రజల స్మృతిపథంలో మాసిపోతుందనుకుంటే, తిరుపతి పట్టణం, చుట్టుప్రక్క గ్రామ ప్రజలను మాత్రం ఇంకా గజగజ వణికించి వేస్తున్నదంటే అతిశయోక్తి కాదు. జూలై 31 చేది రాత్రి రేణిగుంటరోడ్డుమీద ఇద్దరినిచంపి పొదలలో పారేసిపోయిన దారుణ సంఘటన కల్గించిన భయోత్పాతంనుండి వారు తేరుకోకముందే ఇది జరిగింది.

బందిపోట్లబారికి గురియైన ఇంటిపేరు శ్రీ వెంకటేశ్వర విలయం, అది కడప గవర్నమెంటు కాలేజీలో లెక్చరరుగా పనిచేస్తున్న శ్రీ భాస్కరపంతుల విశ్వేశ్వరయ్యది. ఆయన కడపలోనే వుంటున్నాడు. ఇక్కడ ఆయనభార్య శేషమ్మ పిల్లలతోటి వుంటున్నది; ఆమె పద్మావతీ కళాశాలలో లెక్చరరు. ఆ ఇంట్లోనే ఒక పోర్షనులో కో ఆపరేటివ్ బ్యాంకి ఆవరణలో వున్న పోస్టాఫీసు సబ్‌పోస్టుమాస్టరు వుంటున్నాడు.

దుండగులు ఇంటికిటికీ చువ్వలు వంచి గొట్టి లోపల ప్రవేశించారు. ఇంటియజమానురాలు శేషమ్మ వారికి ఒకదణ్ణం పెట్టి తాళాలన్నీ ఇచ్చివేయగలనని, తమను ఏమీచేయవద్దని ప్రాధేయపడిందట. కాని ఆ కసాయీలు ఆమెను, ఆమె కుమారుడు హర్షవర్ధన్‌ను, ఆమె మేనల్లుడు చెక్కారావును తలపై బలంగా బాదారట; వారికడ్డంకై వచ్చిన పోస్టుమాస్టరు శ్రీ రాఘవేంద్రరావును దుండగులు ఏదో ఇనుప ఆయుధంతో రెండుగా కొట్టారు; అతను అప్పటికప్పుడు అక్కడికక్కడే మరణించాడు.




రాజశ్రీ

ఈ దారుణ దృశ్యాలుచూచిన శేషమ్మ కుమార్తె, ఎం.ఎ. విద్యార్థిని రాజశ్రీ, రాఘవేంద్రరావు కుమార్తె శ్రీదేవి, తప్పించుకోడానికి మిద్దెమీదకుపరుగెత్తగా బందిపోట్లు వెంబడించినకారణంగా మిద్దెమీదినుండిదూకి చెరొకవైపుకు వెళ్లారు. రాజశ్రీ ప్రక్కనేనిర్మాణంలోవున్న ఒక మిద్దెవద్దకుచేరేసరికి వెంబడించిన దుండగులు ఆమె తలపై బలంగా కొట్టారట; అక్కడే ఒక గదిలో ఆ యువతిని మానభంగం చేశారట. శ్రీదేవి మాత్రం అక్కడేవున్న ఒక ముళ్ల పొదలో దాక్కున్నదట; బందిపోట్లు ఆ పొదంతా కూడా గాలించారటగాని, దెబ్బలు తగిలినా

—కొరవ 8 వ పేజీలో

నెరోలాక్ వాడండి-
ఆనందాన్ని పొందండి
(రంగు మనజీవితంలో ఒక సమగ్రమయిన భాగం)
డిస్ట్రిబ్యూటర్స్
శ్రీ వెంకటరమణా పెయింట్స్ స్టోర్సు



PHILIPS

Sound Machine D 8623

An incomparable compact stereo system with a 4 band AM/FM Tuner.

All Types of RADIO'S – STEREO'S – Readily Available –

CONTACT :

Authorised Main Dealer :

Trunk Road, Nellore

REDDY & REDDY

Ph. : off. 3666 – resi 3003

సమితులలో గుళికలు తిష్ట వేసుకొనివున్నాయి!

ఫ్యూరడాన్ గుళికలు నల్లి ప్రతి సమితి కేంద్రంలో తిష్టవేసి వున్నాయి. అవి ఎక్కడికీ కదలటంలేదు; ఎట్లా కదుల్తాయి? మొదట మొదట వాళ్లను వ్యతిరేకించినవారా, కాని సకాలంలో గుళికలు రాలేదు. ఇంతవరకే—26 శాతం నల్లిరి పోయిన అవకాశం ఉందాయిలో వరిసుగా వున్నాయి; మూడవది. అవి చిన్న రైతులను మాత్రం వ్యతిరేకించ బద్దాయి. అందువల్ల సమితులలోని వరవరా ఆయన గుళికలు స్థావరలనం చేయండా తగ్గడంగావున్నాయి.

వాళ్లకు అవమతోయిన గుళికలు రైతులేవరకూడా వారవచ్చు. కాని సమితిలోకంటే బయట మార్కెట్‌లో ధర తక్కువగా వున్నప్పటికే సమితిలో ఏ రాయితుతు కొంటారు? సమితివాళ్ళ గుళికల ధర కిలో రూ 22.80 లు. ఎకరాకు పదికిలోలు వేయాలి; అంటే రూ 280 లు. అందులో సబ్సిడీ 25 శాతం. కాని అమొత్తం ఎకరాకు పదహారు రూపాయలకంటే మించకూడదు, అంటే ఎకరాకు రూ 328 లలో పదహారు రూపాయలు పోతే రూ 313 రూపాయలా అవుతుంది, అదే మార్కెట్‌లో కిలో 19 రూపాయలు; అంటే ఎకరాకు 190 లు అవుతుంది, అంటే సమితి గుళికలకంటే బయట్లో కొనుక్కుంటే ఎకరాకు పది కిలోలమీద 22 రూపాయలు తగ్గుతుంది. అన్ని సమితులలో అపాకర్యం వుండక పోవచ్చు; మారకే ద్యాంకువంటి ద్యాంకులు ఇలతపోర్లు వుండకపోవచ్చు కాక; ఇందుకూడకేటు రూరల్‌ద్యాంకు వారు గుళికలు కిలో 17 రూపాయలంతే ఇస్తున్నారని తెలిసింది. సమితివారి ధరలో పోలిస్తే ఎకరాకు రూ 12 లు తగ్గుతుంది. ఈవరిస్థితుల్లో సమితిలో ఎక్కువ ధరపెట్టి కొనే వెర్రిరైతులెవరుంటారు చెప్పండి?

అసలు ప్రయివేటు వ్యాపారులకు రూ. 190 వంతున అమ్మడానికి అవకాశం కలిగినప్పుడు, ప్రభుత్వం కిలో రూ 22 80 లు పెట్టి ఎందుకు కొనవలసివచ్చింది? అంటే పెసీ లేదా?

తుంగ్రో వైరస్ తెగులుమీద భిన్నాభిప్రాయాలు

గుణంలో లేదా? లావాదేవీల్లో లేదా? ధరలో తేడాప్యాసాలనుగూర్చి విచారించడం అవసరమని మా అభిప్రాయం.

ఈ నల్లిరి చిన్నరైతులకే వరిమిత మన్నారు ఎప్పుడూ దేనికైనా పేరు చిన్నరైతులదే; కాని అనుభవం పెద్ద వారిది. ఒక చిన్న పేద రైతు రెండు కిలోలో మూడుకిలోలో గుళికలకోసం పది పదిహేను మైళ్ళదూరానవున్న సమితి కేంద్రానికి పోవడం సాధ్యమూకాదు; గిట్టుబాటూకాదు, అందువల్లనే నల్లిరితో వచ్చే ఎసప్పులుకాని, తెగళ్ళమందులు కాని పెద్దవాళ్ళే స్వాహాచేస్తారు. లేదా పేదవాళ్ళ పేర్ల ద్రాసి వుద్యోగస్తులు కొంచేస్తారు. సుదీర్ఘమైన అనుభవంతో చెప్తున్న వాస్తవంఇది; సాధారణంగా చేస్తున్న ఆరోపణ గాదు. అయితే మార్కెట్ ధర ఎక్కువకాబట్టి గుళికల విషయంలో అటువంటి ప్రమాదంవుండక పోవచ్చు. కాని వైరస్ తెగులు రో రైతులు చితికిపోయివుంటే గుళికల తర తర మందులు పుష్కలంగా సరఫరా చేయవలసింది పోనిచ్చి. రైతులలో చిన్నపెద్ద అనే తేడా చూపడం, నల్లిరిపోయిన మార్కెట్ కంటే ధర ఎక్కువగా వుండడం అన్యాయం? ఇదీ ప్రభుత్వం రైతుకు చేస్తున్న సహాయం.

ఇక తుంగ్రోవైరస్ తెగులుకు సంబంధించి వ్యవసాయ నిపుణుల్లో పేతిన్నాభిప్రాయాలు ద్యోతకమవుతున్నాయి. అమర్త్య ఫోస్ వగైరా నిపుణులు వచ్చిపోయారు; వారుమొలగొలుకు నారుమడులలో తుంగ్రోవైరస్ చాల ఎక్కువగావున్నదని అభిప్రాయం వెలిబుచ్చారు. మొన్న వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ మాలకొండయ్య జిల్లా అంతా పర్యటించిపోయారు, మాలకొండయ్య అంటే అనుభవజ్ఞులై యీ తెగుళ్ళుగుర్చి విషయంలో ఆరితేరినవారు, తుంగ్రో వైరెస్‌నుగూర్చి ఆయన అంత ఆందోళనకరంగా అభిప్రాయం వెలిబుచ్చలేదు. పరిశోధనాలయం పరిశోధకులు చాల విస్తారంగా పర్యటించి, నారుమళ్లు, వాటిపొలాలుకూడా చూచారట. వారి అభిప్రాయం ప్రకారం తుంగ్రో వైరస్ వ్యవసాయశాఖవాళ్లే చెప్తున్నట్లు 80 శాతం ఎక్కడా లేదని, అది అతిశయోక్తి అని తెలుస్తున్నది. ఎక్కడో ఏమోతప్ప మొలగొలుకులో వైరస్ తెగులు అంతగా లేదని వారంటున్నారు. ఈ విషయంలో రీసెర్చి స్టేషన్ ఆఫీసరు శ్రీ వెంకటేశ్వరరెడ్డి 8 తేది పత్రికలవారిని పొలాలకు తీసుకుపోతున్నారు. అంటే వ్యవసాయశాఖవారిలో, పరిశోధనాలయంవారు ఈ విషయంలో ఏకాభిప్రాయం లేదన్నమాట ఇక కచ్చితంగా చెప్పగలిగినవారు రైతులు, ఎరగారుతో తుంగ్రోవైరస్‌తో మున్నా పైరును పూర్తిగా పోగొట్టుకున్న ఒకరైతు. అదేపొలంలో వేసిన మొలగొలుకు పైరస్ అంటలేదని చెప్తున్నారు. వర్షం వచ్చింది. తెగులు ఏమైనా పోతుందేమో చూడాలి. వ్యవసాయశాఖవారు వైరస్ ఎక్కువగా వుందని చెప్పడం కొంపదీసి కమవర్థ వున్న ప్యూరడాన్‌గుళికలు అర్పుచేసుకోడానికి కాదుగదా?

—కొరవ 7 పేజీలో

శభాష్ వివేక్!

మీకు గుర్తుందా?

దాదాపు సంవత్సరం కింతట నెల్లూరులో మెట్రిక్స్ క్లబ్‌వారు ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెస్ పోటీల్లో వివేక్ అనే యువకుడు చెస్ వీరుడు రామనాథన్ కృష్ణన్‌ను మువ్వతిప్పి చెక్ పెట్టి, ఆశ్చర్యపరచాడు. నెల్లూరీయుడైన ఆ యువకుడు చెస్‌లోనేకాదు, విద్యలోనూ అసాధ్యుడే, అజేయుడేనని ఇప్పుడు నిరూపించుకున్నాడు.

మద్రాసు సింప్సన్ కంపెనీ జనరల్ మేనేజరుగా వున్న నెల్లూరు సంపన్న కుటుంబీకుడు శ్రీ దొడ్ల గోపాలకృష్ణారెడ్డి కుమారుడీ వివేకానందరెడ్డి స్వర్గీయ కాకటి కోదండరామరెడ్డిగారి మనవడు. గిండీ ఇంజనీరింగ్ కాలేజిలో ప్రథమ శ్రేణిలో పాసై, బి. ఇ. ఆనర్సు డిగ్రీ పొందిన వివేక్, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎం.బి.ఎ)కి అంతర్జాతీయ స్థాయిలో జరిగే ప్రవేశపరీక్ష (జిమ్యాట్)లో ప్రథమ శ్రేణిలో పాసయ్యాడు. దేశదేశాల విద్యార్థులలో అగ్రశ్రేణిలో నిల్చిన ఒకరిద్దరిలో వివేక్ ఒకడు. ఘనమైన విజయం ఇది.

ఎనిమిది అమెరికా విశ్వవిద్యాలయాల్లో వివేక్‌కు సీటు వచ్చింది.



వాటిలో లాస్ ఏంజిలిస్‌లోని కాలిఫోర్నియా యూనివర్శిటీని ఎంపిక చేసుకొని గతవారం అమెరికావెళ్లాడు.

ఆటపాటల్లోనే కాక, చదువు సంధ్యల్లోకూడా అద్వితీయుడనిపించుకున్న వివేక్‌కు మా శుభాకాంక్షలు.

జిల్లావార్తలు

ఆధునిక పరికరములతో నెల్లూరు పొగతోటలో

ఇ.ఎన్.టి. క్లినిక్ ప్రారంభించి

అతిస్వల్పకాలములోనే అందరి మన్ననలు పొందిన

మా

డా॥ కె. రవీంద్రనాథ్ రెడ్డి, ఎం.బి.బి.ఎస్., డి.ఎల్.ఓ., ఎఫ్.ఎ.ఆ.ఇ.

(చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నిపుణుడు)

నెల్లూరు, శంకర అగ్రహారంలోని కాంగ్రెస్ భవన సమీపంలో

నూతనముగా నిర్మించుకున్న భవనం

ఇ.ఎన్.టి. నర్సింగ్ హోమ్

'84 అక్టోబర్ 7 తేది సాయంకాలం 4 గంటలకు

ప్రారంభిస్తున్న శుభతరుణంలో

మా శుభాకాంక్షలు

డాక్టర్ ఎస్. రామకృష్ణ, ఎం.డి.

,, ఎస్. వసుంధర, ఎం.బి.బి.ఎస్., డి.జి.ఓ.,

కె. శరత్

డాక్టరు సి. రాధాకృష్ణ

Ortho Dentist-Bangalore.

ప్రతినెలా నెల్లూరు వస్తారు.

పలువరుస హెచ్చుతగ్గులను సరిచేసే నిపుణుడైన దంతవైద్యుడు-బెంగుళూరుకు చెందిన డాక్టర్ సి. రాధాకృష్ణ ప్రతినెల రెండవ శని, ఆదివారాలలో నెల్లూరులో రోగులను చూసెదరు.

మొదటిసారిగా అక్టోబరు 13, 14 తేదులలో వస్తారు

వీరి సంహాను పొందగోరువారు ఈ క్రిందిచోట కలుసుకోవచ్చును.

డాక్టర్ జి. కొండారెడ్డి

దంతవైద్యుడు

(డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రి ఎదురుగా)

నెల్లూరు. ఫోన్: 5275

ఉత్తరక్రియలు



మా ఇంటి దైవం

యంత్రపల్లి నరసయ్యగారు

18-9-84 తేది

పరమపదించారు.

వారి కర్మక్రతువులు

10-10-84 తేది బుధవారం

నెల్లూరులో వెట్టిగుంటకోడ్డులో

మా స్వగృహమున జరుగును.

భార్య : ఈశ్వరమ్మ

కుమారుడు-కోడలు : జానకిరామ్, విజయలక్ష్మి

కుమార్తె-అల్లుడు : అనసూయ, మాలకొండప్రసాద్

నెల్లూరు వాడుచ్చట్లు

విమర్శకుడు

వర్షం : హర్షం

గతశుక్రవారం [ప్రవేశించినవారమ్ము] కాని వాయుగుండం లాంటిది ఏదీ లేక, రోజూ వాన చినుకులు రాలు తున్నాయి; జోరుగానూ.

ఏదుకూడా వచ్చింది; మొన్నటివరకు వర్షపాతం అమలున్నారు కాని ఈరోజు సంగం అనికట్టవద్ద 5766 క్యూసెక్కులు ప్రవహిస్తుంది. నీరు పోరాడానికి అనుకూలంగా ఉన్నారు. ఈ రోజు పీరియడ్‌లలో—

సంగం అనికట్టమీద	18 మి.
కలిగిరి రిజర్వాయరు	14 2 మి.
వర్సేపల్లి ,,	61 మి.
నెల్లూరు చెరువు	12.2 మి.

1 తేదీమొదలు ఉదారంగా జిల్లాలో వర్షపాతం వివరాలు ఇవి—

నెల్లూరు:	58 మి. మీ.	
గూడూరు:	62	,,
కోవూరు:	55	,,
రాపూరు:	73	,,
పొదలకూరు:	62	,,
ఆత్మకూరు:	25	,,
వెంకటగిరి:	69	,,
నాయుడుపేట:	34	,,
సూళ్ళూరుపేట:	53	,,
కావలి:	51	,,
ఉదయగిరి:	40	,,

కొన్నిచోట్ల చెరువులు తెగాయట కూడా. ఉదయగిరి తాలూకాలో వది చెరువులు, వెంకటగిరి తాలూకాలో మూడు చెరువులు తెగిపోయాయట.

మొత్తానికి కరువుబాధ తీరిపోయింది. మంచినీటి కరువు తప్పిపోయింది; సంతోషం.

మంత్రి

రెవెన్యూమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ 11 తేదీ ఉదయం నెల్లూరువచ్చి సాయంకాలం వెళ్ళారు. కరువు పరిస్థితి చర్చించటానికి మధ్యాహ్నం తీ. వ లో సమావేశం అన్నారు. ఇప్పుడు పరిస్థితి మారింది గనుక ఉంటుందో ఉండదో!

అధికారవర్గం

డి. యస్. పి. శ్రీ జయరామరెడ్డిని హైదరాబాదుకు బదలీ చేసినట్టేచేసి రద్దు చేశారు. చిన్న బదలీ అన్నారు; ఈ రోజు రద్దన్నారు.

మూడునెలలుగా ఖాళీగావున్న కావలి, ఆత్మకూరు, గూడూరు డి ఎస్ పి స్థానాలను ఇప్పుడు పూరించారు. కావలికి శ్రీ ఉమాపతిని, ఆత్మకూరుకు శ్రీ ఎ. వెంకటేశ్వరరెడ్డిని, గూడూరుకు శ్రీ కె. సత్యనారాయణరావును వేశారు. నెల్లూరు ఇంటెలిజెన్స్ డి ఎస్ పి శ్రీ బాలసుబ్రహ్మణ్యంను హైదరాబాదుకు బదలీచేసి, ఆయన స్థానంలో కలిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జనార్దనరెడ్డిని ప్రమోషను మీద వేశారు.

బందిపోట్లు దొరకలేదట

పడుగుపాడువద్ద 18 తేదీ రాత్రి ముగ్గుర్ని చంపిన బందిపోటుముఠా యింతవరకూ పట్టుబడలేదట. మహారాష్ట్రలో పట్టుబడినట్లు వచ్చినవార్తలు నిజంకాదని ఎస్. పి. శ్రీ గిరీష్‌కుమార్ తెలియజేస్తున్నారు. మహారాష్ట్రలో వన్నూరి అనే గ్రామంలో దాదాపు 40 మంది బందిపోట్లున్నారట. వాళ్ళు నాలుగైదు ముఠాలుగా దేశంమీద పడి దోచుకొంటున్నారట. వాళ్ళలో ఒక ముఠాకుచెందిన ఎనిమిది మందిని ఈ దోపిళ్ళకుముందే పోలీసులు అరెస్టుచేశారట. అటువంటి పడుగుపాడు, తిరుపతి, బెంగుళూరు హత్యలు దోపిళ్ళుకూడా తక్కిన ముఠాలే చేసివుంటాయని అనుమానిస్తున్నారు; నెల్లూరునుంచి పోలీసు అధికారులను అక్కడికి పంపించారు కూడా! ఐతే అంతదాకా ఎవరూ పట్టుబడలేదు; కచ్చితమైన ఆధారాలేవీ దొరికినట్లు లేదు.

తిరుపతి పోలీసు అధికారులుమాత్రం 30, 40 మంది బందిపోట్లను పట్టుకొన్నట్లు చెప్పారట. 18 తేది పడుగుపాడు దోపిడి, అగస్టులో తిరుపతి వద్ద దెకాయిటీ చేసింది తామేనని వాళ్ళు ఒప్పుకొన్నట్లు, వాళ్ళకద్ద ఒక ఉంగరం, చేతిగడియారంకూడా దొరికాయని తిరుపతి పోలీసువారు చెప్తున్నారట.

మొత్తానికి బందిపోట్లు ఇప్పటికి పట్టుబడ్డారో లేదోగానీ, పట్టుబడకపోరనే ధైర్యం మాత్రం పోలీసుల అధికారుల్లో వుంది.

మెక్లిన్స్ స్టేడియం

మెక్లిన్స్‌క్లబ్ బ్రహ్మాండమైన ఇన్‌డోర్ స్టేడియం నిర్మించింది. దానికి ఎస్. పి. శ్రీ గిరీష్‌కుమార్ 4 తేది ప్రారంభోత్సవం చేశారు: ఎలక్ట్రిసిటీ ఎస్. ఇ. శ్రీ బలరామరెడ్డి ఎలక్ట్రిసిటీ స్విచ్‌ఆన్ చేశారు.

స్టేడియంలో షటిల్, టేబిల్‌టెన్నిస్, క్యారమ్స్ వగైరా ఆటలకు అవకాశం ఏర్పర్చారు; సమావేశాలు జరుపుకోడానికి కూడావీలుంది. క్లబ్‌కార్యదర్శి శ్రీ కలవకూరు చంద్రశేఖరరెడ్డి పట్టుదలతో ఈ ఇన్‌డోర్ స్టేడియం సాధించారు.

మెట్టుహత్య

వాకాడుతాలూకా మెట్టులో 1 తేది కొండూరు సుబ్రహ్మణ్యరెడ్డి అనే పాతికేళ్ళ యువకుణ్ణి హత్యచేశారు. హత్య కాదట, చిత్రవధ. ప్రక్కపేజీలో బొమ్మ చూడండి. చేయి నరికేశారు; కాలు విరగ్గొట్టేశారు;

సుబ్రహ్మణ్యరెడ్డి, మరొక ఆరుగురు వాకాడునుంచి రెండెద్దులబండిలో మెట్టు వెళ్తున్నారట. మెట్టు దగ్గర దొంకతిరుగుడులో నిర్మానుష్య ప్రదేశంలో దాదాపు ఇరవైమంది దారికాచి కత్తులు గొడ్డళ్ళతో ముట్టడించారట. ముగ్గురు పారిపోగల్గారు; నల్గురు వారివాత బడ్డారు. దొరికినవాళ్ళను తలా ఒక దెబ్బ వేశారు. సుబ్రహ్మణ్యరెడ్డి అక్కడికక్కడే చచ్చిపోయాడు; ఎల్లసిరి వెంకటయ్య, ఉడతా పెంచలయ్య; దార్ల వెంకటయ్య అనే మిగతా ముగ్గురికి చావుదెబ్బలు, నెల్లూరు పెద్దాస్పత్రిలో చావుబ్రతుకుల మధ్య ఉన్నారు.

మెట్టులో రెండు గ్రూపులు-సర్పంచ్ నేదురుమల్లి జనార్దనరెడ్డి, ప్రత్యర్థులు నల్లపరెడ్డివర్గీయులు. అసమ్మతి సర్పంచ్ నల్లపరెడ్డి వర్గీయులు చావగొట్టారు; ఆయనెట్లాగో ప్రాణంతో బయటపడ్డాడు. ఇప్పుడా కక్షతీర్చుకోడానికి సర్పంచ్ వర్గానికి చెందిన మనుషులు ఈహత్యకు పాల్పడి వుంటారనుకొంటున్నారు. అంతదాకా ఎవరూ అరెస్టుకాలేదు.

కాల్‌గ్యాస్ కేకలు

రెడ్డి అండ్ రెడ్డి శ్రీ వరదారెడ్డి సివిల్ సప్లయిస్ కమీషనర్ నుండి స్టే తెచ్చుకున్నా, దాన్ని జాయింటు కలెక్టరుగారు గౌరవించలేదట; అంటే ఏజన్సీ వీరికి స్వాధీనం కాలేదన్నమాట. 2700 మంది ఖాతాదార్లు గ్యాస్ అయిపోయి నిరీక్షిస్తున్నారు; అవస్థపడుతున్నారు. కాల్‌గ్యాస్ వాడకందార్లది గోలగావుంది.

జిపఅవిశ్వాసం వాయిదాపడింది!

జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీ కొండపనేని మన్నెయ్య మీద ప్రారంభమైన అవిశ్వాస తతంగం, జిల్లా కలెక్టరు శ్రీ నెలవాల పాపిరెడ్డి 'పీటో' చేసినట్లు ఒకవార్త, లేదు, ఒక వెంకటాలం పాటు వాయిదాపడిందని ఇంకొక వార్త. ఏమైతేనేమి అవిశ్వాసపుగొడవ ప్రస్తుతానికి అణిగిపోయినట్లే. మన్నెయ్య పోటీనాడు, రాజకీయాలకు కొత్తవారు కావచ్చుకాని, బహు గట్టివాడనిమాత్రం చెప్పితీరాలి.

తతంగం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిందట. ఓబులరెడ్డి - ఈశ్వరమ్మగారలు తారాస్థాయి వ్యక్తి నడిపారుటండి, వారి ప్రభావం పాపిరెడ్డిగారి మీద ఆయన పలుకుబడి మంత్రి శ్రీనివాసులురెడ్డిగారి మీద పడి ఈ సమస్య ప్రస్తుతానికి సుఖాంతమైందని అంటారు.

> పాపిరెడ్డిగారు
> వీటో చేశారట

వైస్‌ఛైర్మన్ శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి మాత్రం వెనుకంజవేయటంలేదంటున్నారట. ఆ శ్రీనివాసులురెడ్డి కాదనుకుంటే ఈ శ్రీనివాసులురెడ్డి ఏమీ చేయగలుగుతారు?

మొదటి వర్తమానం ఉత్తర దక్షిణ మండలాలను ఛైర్మన్ వైస్‌ఛైర్మన్ మధ్య పంచుకొంటారని అని అధికారయుతంగా అధికారాలు దఖలుచేయడానికి లేదు. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారమైతే అది ఎంతవరకు అమలు జరుగుతుందో, అనుమానం. అందుకు ఇటువంటి ఏర్పాటును ప్రజలెంతవరకూ ఆమోదిస్తారో చెప్పలేము. ఇంతకూ ఆ ప్రతిపాదనవునీతివంటికి గురియైనట్లుండి కొంట్టే, దాన్నిగూర్చిచర్చ అనవసరం.

పైగా అసలుజిల్లా జాయింటుకలెక్టరుగారు కొరకరానికుండా చర్యలుతీసుకుంటే సంతోషించవచ్చు. ఈ విషయంగా ప్రజలను ఇబ్బందిపెట్టడం భావ్యంకాదు.

దొంగతనాలు

దర్గామిట్టలో అంబుజా మెటల్‌వర్క్స్ షాపునద్దవున్న ఒక ఫ్యాన్సీషాపులో 1 తేదీ రాత్రి దొంగలుపడి, దాదాపు రూ 10 వేలు దోచుకపోయారు.

28 తేదీ రాత్రి రాఘవీధిలో న్యూ అంబికా కట్‌పీసెస్ అంగడిలో దొంగలుపడి రూ 1500 లు, 18 గ్రాముల బంగారం ఎత్తుకపోయారు.

శ్రీనాథ జయంతి


వర్ధమాన సమాజార్యస్మారక 6 తేది టౌనుహాల్లో శ్రీనాథ జయంతి జరిగింది. శ్రీ పి. వి. రమణారెడ్డి అధ్యక్షించారు; శ్రీ పోలూరు హనుమజ్జానకీరామశర్మ శ్రీనాథునిగూర్చి ప్రసంగించి, వై. వి. రెడ్డిగారి సన్మానం స్వీకరించారు.

విజయారంభం

విజయదశమినాడు టౌనులో రెండు ఫైనాన్స్‌కార్పొరేషన్లు ఆరంభమయ్యాయి: ఆంధ్రప్రదేశ్ ఇన్వెస్టిమెంట్స్ అండ్ అండ్ సేవింగ్స్ అనేపేరుతో శ్రీ పి.ఎ. సుబ్బారాయుడు ఒకసంస్థ స్థాపించారు; దాన్ని శ్రీ మోగిలి శ్యామల్ ప్రారంభించగా, లాయరు శ్రీ ఎం. శీలామోహన్ అధ్యక్షించారు; శ్రీ కె. వి. రెడ్డి ముఖ్య అతిధిగా శుభాకాంక్షలందచేశారు.

మండపాంవీధిలో ఇంటు చెర్మన్ మిత్రుడు శ్రీ కెంచెం పుష్పోత్తమరావు, శ్రీ ఎస్ కాశీనాథరావు చంద్రికాఫైనాన్స్ కార్పొరేషను ప్రారంభించారు.

—తరువాత 7 వ పేజీలో



సాలిడైర్ టివి కలర్ - బ్లాక్ & వైట్

రెడీస్టాకులో లభించును. త్వరపడండి.

అథరైజ్డ్ డీలర్లు :

శ్రీ దేవి ఏజన్సీస్

నెం. 5, రాయాజివీధి, నెల్లూరు-524 001

మా 'వివేక'చే ప్రారంభోత్సవం జరుపుకొన్న

డాల్ఫిన్ షో రూమ్

(A Men's Wear Shop)

దినదిన ప్రవర్ధమానంగావాలని ఆకాంక్షిస్తూ

మిత్రులు :

వేముంబాక సుధాకరరెడ్డి

పాముూరు సురేష్‌కుమార్ రెడ్డి.

ఫోన్ చేయండి! ఫలసరుకులు పొందండి! ఫోన్: 5958

పద్మిని ప్రొవిజన్స్

17/444, టెక్నికల్ ఎదురుగా

ట్రంక్‌రోడ్డు - నెల్లూరు-524 001

డోర్ డెలివరి సౌకర్యము కలదు



మెట్టు గ్రామంలో 1 తేదీ హత్యగావింపబడిన సుబ్రహ్మణ్యరెడ్డి

జిల్లావార్తలు

(5వ పేజీ తరువాయి)

ఆత్మకూరు మార్కెటింగ్ సొసైటీ

నె. జి. కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ 12 వ శాఖను 30 తేది ఆత్మకూరులో అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటారామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ బ్రాంచిలో ఎరువులు, పురుగుమందులు, నోటు పుస్తకాలు వగైరా విక్రయిస్తారట. శాసనసభ్యులు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ గంగవరపు తిరుపతినాయుడ్ని పిల్ల పిలిపించలేదు; ఆయన వచ్చినట్టూ లేదు. ఇరువురికి రోజుగా ఎడమొగం పెడమొగం అయిపోతున్నది. మాటామంతీ కూడా వున్నట్టు లేదు. ఈ రాజకీయం ఎక్కడికి దారితీస్తుందో మరి!

ఆత్మకూరు పిడుగు : ఇద్దరిచావు

ఆత్మకూరులో 1 తేది ఉదయం 9.30 గంటలప్పుడు పిడుగుపడి, గంధళ్ళ శీనయ్య (18) సోమా జయంతు (7) అనే ఇద్దరు పశువులకాపర్లు చనిపోయారు. ఐదు ఎద్దులు అక్కడికక్కడే అదు...

ALLWYN
2000 SL REFRIGERATORS
NOW with Japanese technology!
AUTHORISED MAIN DEALER
FOR SALES AND SERVICE
BABU ELECTRONICS
KAPU STREET NELLORE PHONE 4212 5078



బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతీ కార్యాలయము

ఆర్. ఒ. సి. నెం. 163/84 ఎ-1 — తేది 1-10-84

టెండరు ప్రకటన

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతీకి యీ క్రింది కనపరచిన అయిటములకు తేది 17-10-84 బుధవారము సాయంకాలం 4 గంటలలోగా కార్యనిర్వహణాధికారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని, రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. సదరు టెండర్లలో పాల్గొనదలచినవారు ఆయా అయిటములకెదురుగా కనపరచిన మేరకు ధరావత్తులు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును. ఇతర విషయములు పంచాయితీ కార్యాలయమునందు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

ఐటం నెం.	వివరము	ఎస్టిమేటు	చెల్లించవలసిన ధరావత్తు
1)	9వ వార్డులో నందం సుబ్బయ్య ఇంటి వద్ద నుంచి పబ్లిక్ బావి వరకు డ్రైను	రూ. 4400-00	రూ. 110-00
2)	బుచ్చి-చెన్నూరు రోడ్డులో బాష్యకార్ల యింటివద్ద నుంచి పారుదల కాలువ వరకు డ్రైయిను	10000-08	250-(0
3)	10వ వార్డులో షేక్ చెత్తుసాహెబ్ యింటివద్ద నుంచి కొత్త బస్టాండు వరకు డ్రైయిను	9900-00	250-00

యస్. సుబ్బయ్య
కార్యనిర్వహణాధికారి

కొంటున్నారట; పిటుగుపడటం, ప్రాణాలు పోవటం అంతా కనుమూసి తెరిచేలోగా జరిగిపోయిందట.

○ ○ ○

నిర్లక్ష్యంలో ఇన్నాళ్ళూ గోడుగోడుమన్నాము. అప్పుడు వర్షం కురిసి రోడ్లో వడవడానికి వీలుండదన్నదని ఆత్మకూరీయులు గుసగుసలాడుతున్నారు. రోడ్లలో గుంటలు మిట్టలు, వానకు గుంటల్లో నీళ్ళు నిల్చి ఏదిగుంటో ఏదిరోడ్డో తెలియక నడుస్తూనేవున్నా వడవాల్సివస్తుందని ఆత్మకూరీయులు అంటున్నారు.

పంచాయతీకి డబ్బులేకనాదు, కాని ఇట్లాంటివి వారిదృష్టికి రావటం లేదు. అడిగితే ఎస్టిమేషన్లో వుంటాం టారు. ఎన్నాళ్ళండి ఎస్టిమేషను?

కలెక్టరమ్మకు వెంకటాచలం కృతజ్ఞత

ముత్తుకూరు-గూడూరు ఆర్. టి. సి. బస్సు వేయించి, వెంకటాచలం, సర్వేపల్లి, ఇస్కపాళెం, పిడిగుంటపాళెం, వంటపాళెం ముత్తుకూరు వగైరా గ్రామాలకు సౌకర్యం కల్పించినందుకు ఆగ్రామ ప్రజలపక్షంగా వెంకటాచలం బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. పద్మనాభ నాయుడు కలెక్టరు కుమారి సుజాతారావుగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాడు. సంవత్సరంగా వివాదంలో వుంటూ ఈరూటు ఇరవై మాసాలపోటీ వల్లాటలో కలెక్టరమ్మ జోక్యంతో రూట్‌ను ఆర్. టి. సి కిచ్చి ప్రజలకెంతో మేలుచేశారని; ఆర్. టి. సి. డిపో మేనేజరు కూడా ఆలస్యం లేకుండా బస్సువేశాడని ఆయన ధన్యవాదాలు తెలియజేస్తున్నాడు.

భోగోలు దౌర్జన్యం

బోగోలు ఉపసర్పంచ్ శ్రీ టి. ప్యాట్రిక్ మీద ఆటేమా సర్పంచ్‌కి సంబంధించిన మనుషులు దౌర్జన్యం చేశారట; అనరానిమాటలన్నారట. అతను పోలీసు రిపోర్టు యిచ్చాడు. మధ్యాహ్న భోజన పథకం సరిగా జరగడంలేదని తాను ప్రకటన చేయడంతో సర్పంచ్ మనుషులు తనమీద దాడిజరిపారని అతని ఆరోపణ. మరోకొందరు పంచాయతీ సభ్యులు కూడా సర్పంచ్ దౌర్జన్యాన్ని ఖండిస్తూ తమకు రక్షణ కల్పించాల్సిందిగా అధికారులను కోరారట.

